

# అదొక్కటి వద్దు!

ఫా.వి.శర్మ

'డాడీ...'

—రాత్రి ఎనిమిదింటికి ఇద్దరం భోజనాలు చేశాక నా గదిలోకి వచ్చిన చిరంజీవి పిలుపు. ఆర్తిగా అలక్కుపోయిన కళ్ళల్లోంచి గుండె లోలోతుల్లోంచి పిలవలేని అరుపు. వాడిచేతుల్లో నాలుగువైపులా పసుపు పూసిన శుభలేఖ!

తీసుకుని తెరిచి చూశాను.

-"శ్రీలక్ష్మిని ప్రభాకరరావు ఐ.ఏ.ఎస్ కిచ్చి..." ఆ తర్వాత అక్షరాలు అలక్కుపోయినట్టు...బాబు కళ్ళలోకి చూశాను.

"శ్రీలక్ష్మి నన్ను చీట్ చేసింది డాడీ... నన్నూ నా మనసునీ కేరేపిన్‌గా వదిలేసి యిన్నాళ్ళ మా షికార్లనీ కబుర్లనీ గాలికొదిలేసి మానసికమైన అనుభూతుల్నీ-అంతకుమించిన దగ్గరితనపు అనుభవాల్నీ 'జానేదేవ్' అని ఈ చిన్నిస్లిప్‌తో ఈ వెడ్డింగ్ కార్డ్‌కి పిన్ చేసి దులిపేసకుంది—" అంటూనే రిబ్బన్ ముక్కలాంటి రంగు కాగితాన్ని నాచేతిలో పెట్టి దుఃఖోద్వేగాన్ని తట్టుకోలేక చివాల్న లోపలకి వెళ్ళిపోయాడు.

లేత నీలిరంగు కాగితంమీద గుండ్రని ముత్యాల్లాంటి అక్షరాలు... ఎంతో పొందిగ్గా—

"డియర్...నువ్వడిగిన వాటిని ఏరోజూ కాదనలేదు. పెళ్ళి అనే-అదొక్కటీతప్ప. నా మ్యారేజ్ ...కోపగించుకోకు.

లవింగ్‌లీ
"సిరి"




కళ్ళజోడు సద్దుకుని మరోమారు చదివాను. ఏ మాత్రం పొరపాటు పడలేదు కదా అని మళ్ళీ మళ్ళీ చదివాను. కానీ, కళ్ళెదుటి నిజం కాదనుకుంటే మాత్రం కాకపోదుగా!

ఒకరోజు ఏదో మీటింగ్ నించి రావడం ఆలస్యం అయ్యేసరికి...వాడు...గదిలో శ్రీలక్ష్మి తో... ఒక్క క్షణంపాటు నా బి.పి. రెట్టింపయింది. కాని...ఎలా... నాగరికత! ఫ్రెండ్లీగా వాడ్ని తల్లిలోటు లేకుండా చిన్నప్పటినుంచీ పెంచిన ఇంటిమసీ...అడ్డొచ్చి ఆపేశాయి.

అరగంట తర్వాత హాల్లోకొచ్చిన ఇద్దరూ అరక్షణంలో అరక్షణం పాటు త్రొటు పడ్డారు....

“జస్ట్...యిద్దరం....సరదా...గా...” నాకు తెలుసు–వయసు పొంగు సరదా ఆటేనని ...గట్లు ఒరుసుకు ప్రవహించే వరదగోదారని...పువ్వెత్తునుంచి క్రిందికి దూకే జలపాతపు హోరని...ఆ హోరు తాలూకు భీభత్సం–ఆ వరద తాలూకు ఉద్రేకం...చల్లారి ఇద్దరి ముఖాలూ తేటగా...కానీ ఇప్పుడు...

“అదొక్కటీ వద్దు-” అట! దేనికి ఇది ఆ సరిహద్దు? జీవంలేని నవ్వొకటి చలనం లేని జడంలాంటి శరీరాన్ని నిశ్శబ్దంగా కుదిపి వేసింది.

‘అదొక్కటీ....’ సరిగ్గా పాతికేళ్ళ క్రితం విన్నమాట—మరో రూపంలో మరోమారు పరిహసించి నన్ను సవాల్ చేసింది!

○ ○ ○ ○

పాతికేళ్ళ క్రితం

-నిక్కర్లు పొడుగు పాంట్స్‌లోకి మారుతున్న రోజులవి! పదోక్లాసు ఫస్టున పాసైన తర్వాతి వేసంగి శెలవులవి

మెల్లిగా తలుపులు దగ్గరగావేసి నాన్నారి గడ్డంపెట్టెలోంచి రేజర్ తీసి బ్లేడు బిగిస్తూంటే....శరీరం మర్డర్ చేస్తున్నంత

ఎక్సయిటింగా వణికింది. ఉత్తరంవేపు కిటికీలో పెద్ద అద్దం పెట్టుకుని గీసుకుంటూంటే స్రరున తెగి రక్తం బిందువు కెవ్వుమంటూ పైకి పొంగింది. సరీగ్గా అదే సమయానికి వీధితలుపు చప్పుడవటంతో ఆ ఖంగారులో మీసం పూర్తిగా తెగి బోసిగా నవ్వింది. క్షణాల్లో సబ్బు నురగను తువ్వాలుతో తుడిచేసి అన్నీ సర్దేసి కిటికీలోంచిచూశా వచ్చింది పద్మ!


"ఓయ్ ఓయ్...ఒక్క డిపి ఎంచేస్తున్నావ్ లోపల..."

కడుపులోమాట గొంతులో అరనిముషం గిలగిల్లాడి బయటికి తన్నుకొచ్చింది.

"నిద్ర...నిద్దరొస్తోంది" అంటూ.

"ఆపప్పుడేం ఇడకవు హరికథక మా అమ్మా నాన్నా యిందాకే వెళ్ళారు... పద...మనమూ పోదాం..." చొరవగా లోపలికి తోసుకొచ్చేసింది తువ్వాలుతో మూతిని కప్పేసుకుని "చెప్తే నీక్కాదూ...నాకు నిద్రొస్తోంది. కావాలంటే నువు పో" అని చెయ్యి విదిలించేసుకున్నాను.

ఓ క్షణం బుంగమూతి పెట్టి అమాంతం దుశ్శాసనుడి పోజులో నా తువాలు లాగేసి ముఖం చూసిందల్లా ఫెళ్ళున నవ్వింది. అంత చిన్న వయసులోనూ ఉక్రోషంతో కోపంతో ఒళ్ళు మండి ఏం చెయ్యాలో తోచక "నిన్నూ" అంటూ దగ్గరగాలాగి బుగ్గ పట్టుకున్నాను అయినా వరద పొంగులా తెరలు తెరలుగా ఆ నవ్వు తన్నుకుంటూనే వస్తోంది. కచ్చపుట్టి బుగ్గమీద కసుక్కున కొరికేశా...
నవ్వాపి కెవ్వుమంది




కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరిగినయ్!
తెల్లని కొబ్బరి మీగడలాంటి బుగ్గమీద పంటినొక్కు ఎర్రగా తేలింది.

"రాక్షసుడా...." అంటూ నా మీదపడి అందిన చోటల్లా ఎడాపెడా కొట్టింది. ఆ వేగన్ని తట్టుకోలేక రెండు చేతుల్లో నడుము చుట్టేసి చేతుల్ని బిగించేశాను. విడిపించుకుందామని తను రేగిన కొద్దీ నా చేతులు మరింత బలంగా బిగుసుకున్నయ్.

జుట్టు రేగిపోయింది ... ఓణీ జారిపోయింది...అంత పోట్లాటలోనూ చేతుల క్రింది మెత్తని స్పర్శకి శరీరం అదోలా అయిపోయింది. పట్టు విడవకుండా అలానే మళ్ళీ బిగించేశా...నా చేతులు క్రిందికి జారాయి.

అలా ఐదు నిముషాలు గడిచాక నా చేతి మీద కరిచేసి 'ఛా' అంటూ పరిగెట్టుకెళ్ళిపోయింది-

ఆ తర్వాత మళ్ళీ పట్నంలో కాలేజీలో నాకు సీటొచ్చిందని నాన్నారు చెపితే నేను సర్దుకుని మువ్వల ఎద్దబండిలో

● రాజ్, అనితా పార్క్‌లో కలుసుకున్నారు షెడ్యూల్ ప్రకారం.

"నేను రాత్రంతా మన గురించి ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చాను అనితా!" అన్నాడు రాజ్.

"ఏమిటది?" ఆత్రుతగా అడిగింది అనిత.

"మనిద్దరం కలసి కొన్నిరోజులు ఎక్కడయినా గడుపుదాం! ఒకవేళ అప్పుడు మనకు సరిపడదనీ, పొరబాటు చేశామనీ అనుకుంటే— ఎవర్దారినవాళ్ళు వెళ్ళిపోవచ్చు...." అన్నాడు రాజ్ ఆవేశంగా.

"అయిడియా బాగానే ఉందిగానీ, ఆ తరువాత ఆ పొరబాటు నెవరు పెంచుకుంటారు?" అనుమానంగా అడిగింది అనిత.

---

ఎక్కేసేదాకా పద్మ నన్ను పలకరించనే లేదు ఎదురుపడితే ముఖం తిప్పుకునేది

మీసం తెగిన సంగతి తెలియనీకుండా కాటుకతో సన్నని గీతలా పూసుకుంటే మంటెక్కేది. తెండ్రోజులదాకా గుమ్మం దాటలేదు ఊరెళ్ళేనాటికి సన్నని మీసం నూనూగుగా మొలిచింది.

ఆ సాయంత్రం—రేపు పట్నం వెళ్తామనగా—

గొడ్ల సావిడిలో నీళ్ళతొట్టి నింపుతూ కన్పించింది పద్మ ఇక ఉండబట్టలేక నేనే పిలవబోతూంటే తనే రమ్మని చేయూపింది.

నాలుగడుగుల దూరంలో నిలబడ్డాను.

"సా...రీ" నసిగినట్టు నా గొంతు నాకే వింతగా ధ్వనించింది

'ఎందుకు?'

విప్పార ఆశ్చర్యంతో తలెత్తాను! పద్మ ఆ విషయాన్ని తెచ్చి ఛడా మడా వాయించేస్తుందనుకున్నాను. కానీ ఈ మాటతో భయం పొర కొద్ది కొద్దిగా జారిపోయింది.

"అబ్బాయిగారి పట్నం చదువుతో మేం గుర్తుంటామో ..."

"ఎందుకుండవు ...అసలు నిన్నెలా మరిచిపోగలను..." గుండెలో మాట పెదవి దాటలేదు.

"అప్పుడే పోజుకొట్టకు...రంగురంగుల బట్టల్లో వయ్యారి భామల్లా అలంకరించుకు వస్తారు కాబోలు .... వాళ్ళని చూసిన కళ్ళకి ఈ పల్లెటూరా..."

అప్రయత్నంగా నే నా చేయి పద్మ పెదాల్ని మూసేసింది.

పరీక్షగా చూశాను. చాలా చవకరకం పూల పరికిణీ, ఓణీల్లో ఆరోగ్యంతో మిసమిసలాడే స్నిగ్ధ సౌందర్యం..."

"ఏంటా చూపు..." చిరు అలకతో మూతిని సున్నాలా చుట్టి అలవోకగా జడ విసిరింది

"వస్తా..."

ఏదో చేయాలన్నా ఏదీ చేయలేని బెరుకుదనంలో నేను వెనక్కి తిరగ్గానే కిసుక్కున నవ్వింది.

క్షణం గడిచేలోగా ఒక్కసారిగా ఆమె నన్ను వెనుకనుంచి ఉక్కిరి బిక్కిరి చేసి...

నిముషంపాటు గుండె హోరుమంది!

పెవాల్ని తుడుచుకుంటూ "గొప్ప... మగాడివే..." పైగా తనే అనేసి అల వోగ్గా చూసి తూనీలాగా ఇంట్లోకి దూసుకు పోయింది.

మర్నాడు మువ్వల బండి కదిలేదాకా పక్కింటి వైపు పద్మకోసం ఎదురు చూస్తూనే ఉన్నాను.

నిరాశగా నా ముఖం వాడిపోయింది.

బండి బాయల్దేరిన నిముషానికి ప్రెసిడెంటుగారి మేడమెంచి చెయూపుతూ కన్పించింది. మనసు హుషారుగా 'హుర్రా' అంది!

• • •

నాలుగేళ్ళకాలం నాలుగు క్షణాల్లా దొర్లి పోయింది. ఇంటర్ అయి డిగ్రీ ఫైనల్ లోకి కూడా వచ్చేసాను.

అన్ని వ్యసనాల్లోనూ బలమైంది ప్రేమించడం. అది ఒకసారి మొదలు పెడితే మాగ్నెట్‌లా లాక్కుపోతూనే ఉంటుంది, అయినా చదువు శ్రద్ధగానే సాగుతోంది. దీపావళికి రమ్మని అమ్మ మరీమరీ రాయడంతో రెండ్రోజులు ముందుగానే వచ్చేసాను. ఆ సాయంత్రం గుడికివెళ్ళాను. గుడి గంటలు ఠంగున ప్రతిధ్వనిస్తున్నయ్.

లోపలికి వెళ్ళి బొట్టుపెట్టుకుని తీర్థం తీసుకుని పద్మని నావాన్ని చెయ్యేపయ్యా పరమాత్మా అని మొక్కుకున్నాను.

బయటకు వస్తూ ఎందుకో అనుమానం వచ్చి తలెత్తాను. చాలా పాతకాలంనాటి గుడి అది. చుట్టూ ఎత్తయిన ప్రాకారం ...పైకి మెట్లు-ఓ కోటలా ఉంటుంది.

అనుమానంగా చూసిన కళ్ళకి అది అనుమానం కాదు-నిజమే అని తెలియడానికి రెండే రెండు నిముషాలు పట్టింది మెట్లు దిగుతున్న పద్మ - ఎవరో... ముప్పయ్ ఏళ్ళ యువకుడు!

ఎందుకో మనస్సు కలుక్కుమంది. తప్పించుకుందామన్నా అవకాశంలేదు. పద్మ చూడనే చూసింది.

"బావున్నావా... ఇతను శంకరం ... వాళ్ళ ఊళ్ళోనే మేము ఇదివరకు ఉండేవాళ్ళం...ఆ(...ఈయన శేఖరంగారు ...ఈ ఊళ్ళోనే డాక్టరుగా కొత్తగా వచ్చారు"

పరిచయంలోనే నామట్టూ సరిహద్దు గీత గీసేసింది!

ఎవరో ఫ్రెండుకోసం ఆ ఊరొచ్చానని అబద్ధమాడి తప్పించుకుని వచ్చేసాను. ఆ రాత్రి నాకే తెలియకుండా కళ్ళు చెమర్చాయి.

గుండె ఖాళీగా అయిపోయింది. భరించలేని వాక్యూమ్!


మర్నాడు మధ్యాహ్నం లైబ్రరీకి వెళ్ళి వచ్చేసరికి గుమ్మంలో ఎదురైంది పద్మ, పలకరింపుగా విష్ చేసి నా గదిలోకి వెళ్ళిపోయాను. కనీసం మాట్లాడటానికి కూడా మనసు అంగీకరించలేదు.

---

● ఓ పెద్దమనిషి ఇన్సూరెన్స్ ఏజంట్ దగ్గర కొచ్చాడు.

"ఉదాహరణకి నేను ఇవాళ మా ఆవిడ పేరున యాభయ్ వేలకు ఒకపాలసీ తీసుకున్నాననుకోండి! రేపు మా ఆవిడ చచ్చిపోతే నాకేమి వస్తుంది?"

"యావజ్జీవం"




సాయంత్రం చెల్లాయీ పద్మ ముఖాలు కడిగి నీటుగా ముస్తాబయి గదిలోకి వచ్చారు.

రాజుగారి తోటకి వెళ్దామని...

తప్పని సరిగానే బయలుదేరాను.

అక్కడ ఇద్దర్నీ వంటరిగా వదిలేసి చెల్లాయి మరో ఫ్రెండుతో ఆడుకోవటం అనే నెపంతో దూరంగా వెళ్ళిపోయింది.

నిజంగా ఈ ఆడపిల్లలకి ఈ సమయ స్ఫూర్తి ఎలా వస్తుందో!

ఇద్దరికీమధ్య నిశ్శబ్దంగా దొర్లిపోతూన్న క్షణాలు...

ఇవన్నీ ఎవరి సొత్తు—

నువ్వు నా సొత్తు అన్నంత ధీమాగా ఆ రోజు కవ్వించిన పద్మేనా...

"చెప్పు..."

నా చేతిమీద మల్లెచెండులాంటి మెత్తటి స్పర్శ...ఆ చేతిలో సన్నని వణుకు...,

"శంకర్...మా నాన్న నాకు పెళ్ళిసంబంధాలు చూస్తున్నాడు. కానీ కోరినంత కట్నం పోసి ఆయన నా పెళ్ళి చేయలేడు. ఈ స్థితిలో డాక్టరు శేఖరంగారు నన్ను పెళ్ళి చేసుకుంటానని ప[illegible] గా కబురు చేశాడు. బామ్మ మంచం పట్టిం.. ఈ కార్తీకంలోనే లగ్నాలు పెట్టాలని గొడవ చేస్తోంది అందుకని..."

ఒక్కసారిగా వెచ్చని వేసవి వడగాడ్పు కొట్టినట్టు అచేతనంగా ఉండిపోయాను. ఎంత నిక్కచ్చిగా, మరెంత ప్రాక్టికల్‌గా మాట్లాడుతోంది. కానీ...కానీ

"కానీ...."అదే అనబోయాను.

"ఇక కానీల ప్రసక్తి పద్దు శంకరం. ఊహలకు భాషరాని వయసులో ఏవేవో అనుకుంటాం. అవన్నీ జీవితానికి బాసటగా నిలవగలవని నేననుకోను."

అన్యాపదేశంగా తన భావాన్ని ధ్వనిస్తోంది.

"కానీ...నా...మన...ప్రేమ"గుండెలో బాధ గొంతులో కొట్టుకుంది.

'కాదనను...నిన్ను నేనూ కోరుకున్నాను. కానీ...జీవితంవేరు...ప్రేమ వేరు...నీ ఫైనల్ ఇయర్ అవాలి... ఉద్యోగం రావాలి అప్పుడు...అప్పుడు పరిస్థితులను నువ్వు ఎలా చెప్పగలవు"

దెబ్బతిన్న నా కళ్ళు చెమర్చనుకూడా లేదు.

అతి సున్నితమయిన ఏమూలో ములుకుల్లా తగిలాయామాటలు.

భర్త : ఇది అన్యాయం! మన వివాహ వేదికమీద నన్నెప్పుడూ ప్రేమిస్తాననీ, గౌరవిస్తాననీ, నేను చెప్పినట్లు చేస్తాననీ ప్రామిస్ చేశావ్! మర్చిపోయావా ?

భార్య : అప్పుడు అందరి ఎదురుగ్గా వాదనలు పెట్టుకోవడం బాగుండదని అలా చెప్పాను.

---

వచ్చేముందు నా ముంజేతిని మెత్తగా ముద్దు పెట్టుకుని వదిలేసింది.

ఇంటికి వచ్చేసరికి ఏడు దాటింది. ఒకటి పడిందని అమ్మ కోప్పడింది.

ఈ పూట పద్మ ఇక్కడే వుంటుందని పాలేరు కుర్రాడితో కబురు చేయించింది అమ్మ.

భోజనాలయ్యాక డాబామీద మంచం వాల్చుకు పడుకున్నాను. ఆకాశంనిండా నక్షత్రాలు—పక్కన పరిహసిస్తున్నట్టు మధ్యలో చక్కని చందమామ.... చుట్టూ గిరిగీసినట్టు కాంతి వలయం....

రూపాయి కాసంత చంచలమైన ఆడది! బొమ్మాబొరుసుల్లా తనలో ద్వంద్వ ప్రకృతిని నిబిడీకృతం చేసుకున్నఆడది. ఓవైపు ఏముందో మరోవైపు చచ్చినా తెలియనీయని మందమైన అడ్డుగోడలా చిక్కని అంతరంగం...అవకాశాన్ని అర్థంచేసి బేరీజు వేసుకుని గంతులేసే పరవళ్ళు...

భగవంతుడా ఎందుకు నేర్పావీ 'ప్రేమని!

ఆలోచనల్తో ఏ రాత్రికో మాగన్నుగా నిద్రపట్టిందేమో

మెత్తటి స్పర్శకి కళ్ళు తెరిచిచూశాను. రాత్రి ఎంతయిందో తెలీదు. మంచంలో పక్కనే కూర్చుంది పద్మ!

దిగ్గున లేచాను,

"పద్మా..." ఆశ్చర్యం కన్నా భయమే నా గొంతులో నాకే వినిపించింది.

"ష్! గట్టిగా అరవకు...అందరూ నిద్ర పోతున్నారు..."

"ఎందుకు వచ్చా..."

చూపుడు వేలితో నానోరు మూసేసింది. తెల్లని పూలచీర...చందమామ వెలుగులో ధవళకాంతులీనుతోంది. జడలో మల్లెపూలు గుప్పు మంటున్నాయి. క్షణం పాటు వివశుణ్ణి అయాను. నాలుగు చేతుల సంకెల బిగుసుకుంది.

ఒకే ఒక్క-క్షణం...స్ప్లిట్ సెకండ్....

"శంకర్...నువ్వంటే నాకు చచ్చేంత యిష్టం...కానీ పెద్దాళ్ళమాట కాదను లేను... నీ మనసు బాధ పెట్టలేను.... ఈ ఒక్కసారికి నీమనసు తీర్చుకో. నీకు అన్యాయం చేస్తున్నాననే భావనని నా లోంచి తొలగిపోనీ"...


ఛెళ్లన కొరడాతో కొట్టినట్లు వెనక్కి జరిగాను.

"అర్థం చేసుకో శంకరం... పెళ్ళి అనే అదొక్కటీ వద్దు...ఇంకేమైనా అడుగు కావాలంటే..."

"గెట్ లాస్ట్ సమ్ వేర్... యూ డెవిల్"

ఎలా అరిచానో నాకే తెలియదు. నరాలు విచ్చుకత్తుల్లా ఎగిసెగిసి పడ్డాయి. పద్మ వెళ్ళిపోయింది.

నీకు అనుభవం కావాలి-నాకు అనుభూతి




శావాలి.
రెండూ రెండు దారులు.
నా దారివెంట విడిపోయాక ఆ రాత్రే పద్మని ఆఖరిసారిగా చూశాను.
ఆ తర్వాత—
జీవితం నాకు విలువల్ని నేర్పింది.
నాలో పద్మ మీది కసిని పుస్తకాలమీద చూపించాను.
లెక్చరర్ని అయ్యాను. పెళ్ళి చేసుకున్నాను.
ఏడాది తిరక్కుండానే చిరంజీవిని ప్రసవించి వాణ్ని 'చిరంజీవ' అని దీవించకుండానే వెళ్ళిపోయింది శారద.
తల్లిలేని పిల్లాణ్ని నా గుండెల మీద మోశాను. వాడివాళ గుండె బద్దలయేలా ఏడుస్తున్నాడు.
ఎలా ఓదార్చను?
ఏమని వాడిబాధ చల్లార్చను?

o o o

పెళ్ళి పందిరి సువాసనలతో నిండుగా ఉంది. ఆహూతులంతా కార్లూ స్కూటర్ల స్థాయికి తగ్గని వాళ్ళే!
ఓ కుర్చీలో కూర్చున్నాను. చేతిలో శుభలేఖవేపు చూశాను.

పెళ్ళి పీటలమీద ప్రభాకరరావు ఐ. ఏ. యస్. కూర్చున్నాడు. ప్రక్కనే శ్రీలక్ష్మి నవ వధువులా ముస్తాబయి ఉంది.
నన్ను చూడగానే లక్ష్మి ఒక్క క్షణం... అందులో సగకాలంపాటు ఆ అమ్మాయి ముఖం కళ తప్పింది.
"నీ పెళ్ళికి మావాడి తరపున నాకానుక" అందించాను.
-అందులో ఉన్నవి తను చిరంజీవికి రాసిన ఉత్తరాలూ, వాడితో తీయించుకున్న ఫోటోలూనూ! తన మనోవైపు జీవితంలా ఆడది ఏనాడూ వాటిని భర్త కంట పడనీయదు!
రిక్షా దిగుతూంటే డాబా మీద నిల్చుని ఎదురుచూస్తూ కన్పించాడు చిరంజీవి.
ఆ కళ్ళలో అర్థం కాని ఆశ... చూపుల్లో వ్యక్తం కాని ఆర్తి!
నాలో తండ్రి మనసు బాధగా నిట్టూర్చింది.
"పిచ్చిగనా నావయసు వచ్చేదాకా నీకు నేనివాళ చేసిన పని నచ్చక పోవచ్చు— అందుకేరా నీకు చెప్పటం లేదు!" ●

---

*ఈ కథ జ్యోతి కార్యాలయంలో పెద్ద సంచలనాన్ని రేపింది.*
*ప్రచురించవద్దని ఉద్యోగినులు, ప్రచురించాలని ఉద్యోగులు రెండుగా విడిపోయారు. ప్రచురణకి ముందే ఇంత సంచలనాన్ని రేపిన ఈ కథ మీద మీ అభిప్రాయాల్ని రచయితకే డైరెక్టుగా తెలపండి.*

*ఎ. వి. శర్మ.*
3-1-210, *సోమసుందరం స్ట్రీట్*
*సికింద్రాబాదు-3*